క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

వలిగొండ : మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన పలువురు యువకులు గురువారం బీఆర్‌ఎస్ నాయకుడు ముద్దసాని కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో తుమ్మల వెంకట్ రెడ్డి, పనుమటి మ మతా నరేందర్ రెడ్డి, హనకరయ్య, మొగిలిపాక రమేష్, ఎమ్మె లింగ స్వామి పాల్గొన్నారు.

ఉపాధిహామీ పథకం ఆవిర్భావ దినోత్సవం

భువనగిరి : పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో గురువారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఈఓ కృష్ణారెడ్డి, ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

చౌటుప్పల్ : మండలంలోని దేవలమ్మనాగారం గ్రామంలోని ప్రాథమిక, జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యుడు శశిధర్, ప్రధానోపాధ్యాయులు రాధిక, పద్మ, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు. మండల పరిధిలోని మందోళ్లగూడెం గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి పృథ్వీరాజ్, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ పాల్గొన్నారు.

సుమధుర ఫౌండేషన్ సేవలు అభినందనీయం

రామన్నపేట : గ్రామాభివృద్ధికి సుమధుర ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం అన్నారు. మండలంలోని ఇస్కిళ్ల గ్రామంలో సుమధుర ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్మిస్తున్న తాత్కాలిక తరగతి గదులను గురువారం ఆమె పరిశీలించారు. ఆమెవెంట సర్పంచ్ యాద య్య, పంచాయతీ కార్యదర్శి స్వరూప, ప్రధానోపాధ్యాయుడ శ్రీనివాస్ ఉన్నారు.

బాలుర వసతి గృహం తనిఖీ

మోత్కూర్ : మండల కేంద్రంలోని వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహ లోని విద్యార్థులకు యూనిఫామ్ అందజేశారు. ఆయన వెంట వార్డెన్ జ్యోతి ఉన్నారు.

వంజరులు ఐక్యంగా ఉండాలి

రామన్నపేట : వంజరులు ఐక్యంగా ఉండాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు రత్న భిక్ష పతి, సాల్వేరు శ్రీనివాస్, బెండ క్రిష్ణ అన్నారు. గురువారం మండలకేంద్రంలో జరిగిన వంజరి సంఘం సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బట్టె క్రిష్ణమూర్తి, సాల్వేరు అశోక్, లింగం, సంతోష్, ప్రవీన్, బట్టె క్రాంతి, లక్ష్మన్, నటరాజ్, అంజయ్య, గోపాల్, శ్రీనివాస్, మహేష్, రాజు, రాహుల్, శంకర్, రవి, రమేష్, ఉపేందర్ పాల్గొన్నారు.

విద్యారంగానికి పెద్దపీట

సంస్థాన్ నారాయణపురం: విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎంపీపీ గుత్త ఉమాదేవి అన్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా చిల్లాపురంలోని ప్ర భుత్వ పాఠశాల ప్రహరీ నిర్మాణానికి గురువా రం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో స ర్పంచ్ మంజుల, ఎంపీటీసీ విజయ, ప్రేంచందర్ రెడ్డి, సైదులు, దశరథ, గఫూర్ పాల్గొన్నారు.

మద్దతు ధర ప్రకటించాలి

మోత్కూరు : అన్ని రకాల పంటలకు మద్దతు ధర ప్రకటించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ అన్నారు. గురువారం మోత్కూరు మండలం ముశిపట్ల గ్రామంలో రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్, రాంరెడ్డి, పాపిరెడ్డి, వరమ్మ, అండాలు, సరిత, లింగారెడ్డి, నర్సిరెడ్డి, కిష్టయ్య, ముత్యంరెడ్డి పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయాలి

చౌటుప్పల్ : గొర్రెల పంపిణీ పథకంలో నగదు బదిలీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8నుంచి నిర్వహించనున్న పాదయాత్రను జయప్రదం చేయాలని గొర్రెలు, మేకల పెంపకదారుల సంఘం రాష్ట కార్యదర్శి ఉడుత రవిందర్ డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో గురువారం జరిగిన పెంపకందారుల సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో బండారు నర్సింహ, అవిశెట్టి శంకరయ్య, మద్దేపురం రాజు, శ్రీశైలం, మల్లేశం, పాండు, పర్వతాలు, అంజయ్య, వెంకటేశ్వర్లు, రమేష్, సైదులు, జంగయ్య పాల్గొన్నారు.

ఉజ్వల భవిష్యత్‌ను నిర్మించుకోవాలి

సంస్థాన నారాయణపురం: విద్యార్థులు గొప్ప ఆలోచనలు చేసి ఉజ్వల భవిష్యత్‌ను నిర్మించుకోవాలని వ్యక్తిత్వ వికాస నిపుణుడు వెంకటేశ్వర్లు అన్నారు. జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం సాయి ఓరల్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస శిక్షణ శిబిరం నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సురేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

యథేచ్ఛగా ఇసుక రవాణా

- అనుమతుల పేరుతో అక్రమ దందాకు తెర
- ఒక ట్రిప్పుకు పర్మిషన్ తీసుకుని 4నుంచి 5ట్రిప్పుల తరలింపు
- ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న ఇసుకాసురులు
- పట్టించుకోని అధికారులు



మాసాన్‌పల్లి వాగునుంచి ట్రాక్టర్‌లో తరలిస్తున్న ఇసుక

గుండాల : మండలంలోని బిక్కేరు వాగునుంచి ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. డబుల్ బెడ్‌రూమ్, సీసీ రోడ్ల నిర్మాణం, వ్యక్తిగత అవసరాల కోసం మండల అధికారులు ఇసుక వాహనాలకు అనుమతులు ఇస్తున్నారు. దీనిని ఆసరాగా చేసుకుని ఇసుక మాఫియా దారులు అక్రమ దందాకు తెరలేపారు. ఒక ట్రిప్పుకు రూ.450 డీడీ చెల్లించి అనుమతులు పొంది ఈ అనుమతి సాకుగా 10 నుంచి 12ట్రిప్పులను తరలిస్తూ ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్నారు. ఈ దందా మాసాన్‌పల్లి, బండకొత్తపల్లి గ్రామాల్లో జోరుగా సాగుతున్న అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

రూ.3వేలకు ఒక ట్రిప్పు..

ఒక ట్రాక్టర్ ట్రిప్పు బయట మార్కెట్లో రూ.3వేల నుంచి రూ.5వేలు పలుకుతుండడంతో మండలానికి చెందిన పలువురు ఇసుక అక్రమ రవాణాను ప్రధాన ఆదాయ వనరుగా ఎంచుకుంటున్నారు. ప్రభుత్వం నుంచి ఒకటి, రెండు ట్రిప్పులకు అనుమతులు పొంది 10 నుంచి 12 ట్రిప్పుల ఇసుకను తరలించి గ్రామాల్లో విక్రయిస్తున్నారు. కొంతమంది వాగు ద్వారా తరలించిన ఇసుకను ఒకచోట డంప్ చేసి రాత్రివేళ టిప్పర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమ ఇసుక దందా మూడు పువ్వులు, ఆరు కాయలుగా నడుస్తుండడంతో అధికారులకు ఇసుక మాఫియాదారులు మామూళ్ల మత్తులో ముంచుతూ అక్రమ వ్యాపారా నికి అడ్డంకులు లేకుండా చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇదిలా ఉండగా ఇసుకను తరలించే ట్రాక్టర్లు అతివేగంగా వస్తుండడంతో వాహనదారులు, ప్రయాణికులను భయ భ్రాంతులకు గురవుతున్నారు.

నామమాత్రపు తనిఖీలు..

ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన పోలీస్, రెవెన్యూ అధికారులు నామమాత్రపు తనిఖీ చేసి వదిలేస్తున్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని సంబంధిత రెవెన్యూ అధికారులకు అప్పగించిన తక్కువ మొత్తంలో ఫెనాల్టీ వేసి వదిలేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇళ్ల నిర్మించుకోవాలనే లబ్ధిదారులకు అనుమతులు ఇచ్చేందుకు పలు ఆంక్షలు పెట్టే అధికారులు అక్రమ ఇసుక దందాదారులకు ప్రతిరోజు అనుమతి ఇవ్వడం ఏమిటని పలువురు బహిరంగంగానే ప్రశ్నిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు. బిక్కేరు వాగులలో ఇసుకను తరలిస్తే భూగర్భ జలాలు అడుగంటి పోయి బావులు, బోర్లు ఎండిపోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని, నిబంధనల మేరకే ఇసుక తరలింపునకు అనుమతులు ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

ఇతర ప్రాంతాలకు ఇసుక తరలిస్తే చర్య తీసుకుంటాం

అనుమతిపొందిన లబ్ధిదారులకు మాత్రమే ట్రాక్టర్ యజమానులు ఇసుకను పోయాలి. అనుమతి కన్నా ఎక్కువ ట్రిప్పులు తోలినా.. ఇతర ప్రాంతాలకు తరలించిన క్రిమినల్ చర్యలు తీసుకుంటాం.తనిఖీల్లో అక్రమంగా ఇసు క తరలిస్తూ పట్టుబడితే ఆ ట్రాక్టర్‌ను సీజ్ చేస్తాం.

– జ్యోతి, తహసీల్దార్

కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

రామన్నపేట : మండలంలోని సిరిపురం గ్రామంలో శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు గురువారం కొనసాగుతున్నాయి. భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. నాగార్జునాచార్య ఆధ్వర్యంలో చతురస్థాన అర్చనలు, గరుత్తాన్యాసం, మూర్తికుంభ ఆరాధన, నవగ్రహ మండపారాధన, క్షీరాధివాసం, బలిహరణపూజలు నిర్వహించారు. 108 ద్రవ్యాలతో ఆదివాసలు, ధాన్యాధివాసం, హిరణ్యాసం పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయచైర్మన్ ఏళ్ల నాగమణిబుచ్చిరెడ్డి, జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్, ఎంపీటీసీ బడుగు రమేష్, జెల్ల శ్రీనివాస్, రమేష్, ఏళ్ల యాదిరెడ్డి, ఏళ్ల బుచ్చిరెడ్డి, ఏళ్ల నర్సిరెడ్డి, అనంతరెడ్డి, ఏళ్ల మాధవ రెడ్డి, కొంగరి వెంకటేశం, బూరం పాండు, మాంద్ర రమేష్, తుంగ నర్సింహ, మార్కయ్య, యాదగిరి పాల్గొన్నారు.

నేడు విగ్రహ ప్రతిష్ఠాపన

ఉత్సవాల్లో భాగంగా విశాఖ శారదపీఠాధిపతులు శ్రీ స్వరూపనందేంద్ర సర్వసతి ఆధ్వర్యంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించనున్నారు.

ఉమామహేశ్వర స్వామి ఆలయంలో హోమం

బొమ్మలరామారం : మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలోని శ్రీ ఉమా మహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం లక్ష్మి హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ఉదయం అభిషేకం, గీ తా హోమం, పూర్ణహుతి కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి, సర్పంచ్ బీరప్ప, ఉప సర్పంచ్ రామిడి రాంరెడ్డి, సాయి రెడ్డి, ఆంజనేయులు, జంగా రెడ్డి, కల్పన వెంకటేష్, నర్సింహ, మల్లా రెడ్డి, నర్సింహ రెడ్డి, మలాన పాష, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

ఘనంగా మహా పడిపూజ

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీబాలాజీ రామకృష్ణ దేవాలయంలో గురువారం శివదీక్ష ద్వాదశ జ్యోతిర్లింగాల మహాపడి పూజను ఘనంగా నిర్వహించారు. పంచామృత అభిషేకాలు, లక్ష బిల్వార్చన పుష్పాలతో పూజలు చేశారు. టీపీసీసీ ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి, హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బొల్ల శివశంకర్, మాలధారులు ఆదిమూలం శంకర్, కుక్కల నర్సింహ, కోయిల కృష్ణ, తీగుల్ల వెంకటేశం, జ్యోతిరమేష్, వీరమళ్ల దాసు, అశోక్, మధుసూదన్, సదానందం ఉన్నారు.

బీఆర్‌ఎస్‌ను మరింత బలోపేతం చేయాలి



కండువా కప్పుతున్న గొంగిడి మహేందర్ రెడ్డి

గుండాల : బీఆర్‌ఎస్‌ను మరింత బలోపేతం చేయాలని డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు గురువారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నారన్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొంగు శ్రీశైలం, తుమ్మ చిన్నపురెడ్డి, కక్కెర్ల నర్సయ్య గౌడ్, కె.రవి, ఎం.వెంకటేషం, అహ్మద్, రషీద్, ఎలయ్య, భోజరాజు పాల్గొన్నారు.

హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం



వాటర్ క్యాన్లను పంపిణీ చేస్తున్న బీర్ల అయిలయ్య

బొమ్మలరామారం : ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని అమలులో ప్రభుత్వం విఫలం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం మండలంలోని ఫక్కీరు గూడెం, మేడిపల్లి, మైలారం, కిందితండా, తిర్మలగిరి, మైసిరెడ్డిపల్లి, పెద్దపర్వతాపూర్, రంగాపూర్, రామలింగంపల్లి,తూంకుంట, మునీ రాబాద్, మాచన్‌పల్లి, మర్యాల గ్రామాల్లో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగిర్తి మల్లేష్, సర్పంచ్‌లు యంజాల కళ, రాంపల్లి మహేష్ గౌడ్, ఎంపీటీసీలు ఏర్వ హేమంత్ గౌడ్, ఈదమ్మ, శ్రీహరి నాయక్, నాయకులు,మర్రి భగవంత రెడ్డి, రాజేష్ పైలెట్, వెంకటేష్, శ్యామల్ రెడ్డి, గట్టయ్య, జితేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి శ్రీకాంత్, మైలారం ఈశ్వర్, బైరగోని శ్రీనివాస్ గౌడ్, చంద్రమౌళి పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి



బహుమతులు అందజేస్తున్న హరిశంకర్ గౌడ్

యాదగిరిగుట్ట రూరల్: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు సుధగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. మండలంలోని తాళ్లగూడెం గ్రామంలో సుధగాని ఫౌండేషన్ సహకారంతో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీజన్-3 జిల్లా స్థాయి క్రికెట్ పోటీల విజేతలకు గురువారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు తోటకూరి బీరయ్య, భాస్కర్, కళ్లెం శ్రీనివాస్ గౌడ్, ఆర్గనైజర్‌లు బత్తిని మహేష్ గౌడ్, వట్టిపల్లి రాజు, ఈదులకంటి మధు, సుధగాని కరుణాకర్, సాయి, చింటు, దుర్గ ప్రసాద్, ప్రశాంత్, సాయికుమార్, ప్రేమ్ చంద్, సిద్ధు, సూర్య, సంపత్, ప్రణయ్, భువనచంద్ర పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'కేంద్ర బడ్జెట్‌లో చేనేతకు మొండిచేయి'

మోత్కూరు : కేంద్ర బడ్జెట్‌లో చేనేత పరిశ్రమకు మొండిచేయి చూపించిందని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన ఏడేళ్ల కాలంలో చేనేతకు బడ్జెట్‌లో నిధులను తగ్గించి గతంలో అనేక చేనేత పథకాలను రద్దు చేసిందని విమర్శించారు. సమావేశంలో పసునూరి నారాయణ, వంగరి బాలరాజు, సంజీవ, ఏలూరి మత్స్యగిరి, పసునూరి రమేష్ తదితరులున్నారు.

ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

రామన్నపేట : కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విశ్వకర్మ సమ్మాన్‌యోజన పథకం ప్రవేశ పెట్టడం పట్ల హర్షం విశ్వకర్మసంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రధానమంత్రి మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కన్నెకంటి వెంకటేశ్వరాచారి, చొల్లేటి పాండురంగాచారి, కె.శ్రీనివాస చారి, పాండురంగాచారి, మారోజు రాఘవాచారి, కొండోజు సాగరాజు, చొల్లేటి నరేష్, శుభకోటి శశిక్రిష్ణమాచారి, సురేంద్రాచారి, చంద్రమౌళిచారి తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ రహిత తెలంగాణే సీఎం కేసీఆర్ ధ్యేయం



మోత్కూరు : కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న కంచర్ల రామకృష్ణారెడ్డి



భువనగిరి : కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర పరిశీలకురాలు స్వప్న

మోత్కూరు: అంధత్వ రహిత తెలంగాణే సీఎం కేసీఆర్ ధ్యేయమని రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం స్థానిక సర్పంచ్ ఎలుగు శోభతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కంటి వెలుగు పథకం రూపుదిద్దుకుందన్నారు. ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి, సర్పంచ్ ఎలుగు శోభ, మండల పరి షత్ కోఆప్షన్ మెంబర్ సాజిద్‌పాషా, సర్పంచ్‌ల పో రం మండల అధ్యక్షులు రాంపాక నాగయ్య, మండల స్పెషల్ ఆఫీసర్ కె.యాదయ్య, డాక్టర్లు హేమంత్‌కుమార్, రమేష్, విష్ణు, సోమయ్య, ఆంజనేయులు, గుండు యాదయ్య పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం పరిశీలన

భువనగిరి : మండలంలోని అనాజీపురం , వడపర్తి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలను గురువారం రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ స్వప్న పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాన్ని ప్రతిఒక్కరూ సద్వి నియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాంచన, పర్యవేక్షకులు ప్రపుల్లదేవి, నవీన్, సురేష్, కిరణ్, సునంద, సాయి ప్రసన్న, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాధికారులకు కంటి పరీక్షలు

యాదగిరిగుట్ట: కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా గురువారం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయ అధికారులు, సిబ్బందికి శ్రీ సత్యనారాయణస్వామి వ్రత మండపంలో కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయాధికారులు, సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



చౌటుప్పల్ : కంటి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

చౌటుప్పల్ : కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ బండమీది మల్లేషలు అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు చింతకింది కాటంరాజు, సికిలంమెట్ల జయంత్ తదితరులు పాల్గొన్నారు.

సరస్వతిదేవి విగ్రహం ఆవిష్కరణ

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల విద్యాలయంలో బద్దుల అరవింద్ జ్ఞాపకార్థం పవర్ యూత్, అరవింద్ స్నేహితులు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సరస్వతి దేవి విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు.

నిరుద్యోగ భృతి ఇవ్వాలని ధర్నా

ఆలేరురూరల్ : యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్ఐ నరేంద్రచారీకి వినతీపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ లోకేష్, మాకసూద్, కాసుల భాస్కర్, నవీన్, సాయి, నాగరాజు, అనీల్, హరిబాబు, ప్రవీణ్, ఎండీ బాబ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని అంతమ్మగూడెం గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రావుల లింగస్వామి, ఉపాధ్యక్షుడిగా బండారి కుమార్, ప్రధానకార్యదర్శిగా గుమ్మి సుధాకర్‌రెడ్డి, సహాయకార్యదర్శిగా బండ పాండు, కోశాధికారిగా నెట్టు రమేశ్, సభ్యులుగా సుర్కంటి రామకృష్ణారెడ్డి, పీసాటి మాసిరెడ్డి, వల్లూరి లింగస్వామి, రావుల శేఖర్, శ్రీశైలం, రాజశేఖర్, రావుల శ్రీశైలం, తిరుమలేశ్, శివారెడ్డి, లింగారెడ్డి, జంగారెడ్డి, బాల్‌రెడ్డి, మహేశ్, శంకర్, సురేందర్ ఎన్నికయ్యారు.

నూతన ట్రేడ్ లైసెన్స్ విధానాన్ని రద్దుచేయాలి

చౌటుప్పల్ : నూతన ట్రేడ్ లైసెన్సు విధానాన్ని రద్దుచేయాలని కోరుతూ వర్తక సంఘం ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కమిషనర్ భాస్కర్‌రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షుడు వీసం చంద్రారెడ్డి, ప్రధానకార్యదర్శి కర్నాటి శ్యాం ప్రసాద్, ప్రతినిధులు ఢిల్లీ శంకర్‌రెడ్డి, గోశిక రాజేందర్, మల్లేపల్లి సంజీవరెడ్డి, అయ్యాడపు ప్రతాప్‌రెడ్డి, పున్న సత్యనారాయణ, కామిశెట్టి చంద్రశేఖర్, మంచికంటి రమేష్, జిల్లా భిక్షం, మండలోజు సుభాష్‌చారి, సుంచు రాజు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలని వినతి

బీబీనగర్: ఆశవర్కర్లకు వేతనాలు పెంచాలని కోరుతూ సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో గురువారం స్థానిక పీహెచ్‌సీ మెడికల్ అధికారి మౌనికకు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో గాడి శ్రీనివాస్, ఆశవర్కర్లు అనురాధ, ఉష, గంగలక్ష్మి పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని..

చౌటుప్పల్ : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆశవర్కర్‌లు గురువారం ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గిర్కటి నిరంజన్, మాధవరెడ్డి, యాట కృష్ణ, తగరం వెంకటేష్, రమేష్, రాములు, పద్మశ్రీ, పర్వీద్, శోభ, బాలశ్రీ ఉన్నారు.

నూతన ఆవిష్కరణలతోనే చేనేతకు మనుగడ



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్

భూదాన్‌పోచంపల్లి : మారుతున్న కాలాగుణంగా నూతన ఆవిష్కరణలు సృష్టించినప్పుడే చేనేత పరిశ్రమ మనుగడ సాగిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ అన్నారు. గురువారం పోచంపల్లి పద్మశాలి చేనేత కార్మికుల చీరల ఉత్పత్తిదారుల సంఘం 15వ వార్షిక సమావేశాన్ని మెదక్ జిల్లాలోని ఏడుపాయల వనదుర్గ ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో చీరల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు రుద్ర శ్రీశైలం, బీజేపీ చేనేతసెల్ రాష్ట్ర కన్వీనర్ ఎన్నం శివకుమార్, పద్మశాలి కార్మికసంఘం అధ్యక్షురాలు మెరుగు శశికళ, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు సూరెపల్లి రాము, రుద్ర చెన్నకేశవులు, కర్నాటి నర్సింహ, బుచ్చిదాసు, చంద్రశేఖర్, ఆంజనేయులు, ఏలే పాండు, రామకృష్ణ, నక్క రాంచంద్రం, కటకం నరహరి, బత్తుల కుమార్, వేముల నర్సింహ, వేముల ధనుంజయ్య, గుండు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల కరపత్రం విడుదల

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పెద్దరావులపల్లిలోని శ్రీ భూ నీలాదేవి సమేత శ్రీ రంగనాయక స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను గురువారం హైదబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్ట బాలమణి సుదర్శన్, అంజయ్య, కొండల్‌రెడ్డి, సంపత్, రామకృష్ణ, గణేశ్, నర్సింహ పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తికి గాయాలు

చౌటుప్పల్: పట్టణ కేంద్రంలో జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తంగడపల్లి చౌరస్తా వద్ద హైదరాబాద్ నుంచి గుర్తుతెలియని వ్యక్తి విజయవాడ వైపు వెళ్తున్నాడు. అదే సమయంలో హైదరాబాద్ వైపు వెళ్తున్న వాహనం అతడిని ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడ్డ అతడిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుడి వివరాలు తెలియరా లేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

ఆత్మకూరు(ఎం): మండలంలోని సింగారం గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు గురువారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జామ యాదయ్య, ఎంపీటీసీ పల్లెర్ల సత్యనారాయణ, ఆర్ఐ యాదగిరి, ఉప సర్పంచ్ పంజాల యాదగిరి, ప్రభాకరరెడ్డి, రవికిరణ్, దాసరి చంద్రమౌళి, లక్ష్మి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

కౌన్సిలర్లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి

చౌటుప్పల్ : మున్సిపల్ కౌన్సిలర్లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని మున్సిపల్ కౌన్సిలర్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎండీ బాబాషరీఫ్ కోరారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ నెలకు రూ. 5వేల పెన్షన్ అందించేందుకు బడ్జెట్ సమావేశాల్లో తీర్మానం చేయాలని కోరారు.

గణేశ్‌కు పరామర్శ

మోత్కూరు : ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా కన్వీనర్‌గా పని చేస్తూ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మోత్కూరు మండలం ముశిపట్ల గ్రామానికి చెందిన బుషిపాక గణేష్‌ను గురువారం ఆయన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పరామర్శించారు.

మారెమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో నిర్మించనున్న శ్రీ మారెమ్మతల్లి, శ్రీ పాపమ్మతల్లి ఆలయ నిర్మాణానికి గురువారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి , ఉత్సవకమిటీ చైర్మన్ ఎడ్ల నరేందర్‌రెడ్డి, పూజారి చిన్నపాక స్వామి, సత్తయ్య, నర్సింహరావు, లింగస్వామి, రవీందర్, మల్లేశం, ఎడ్ల సురేందర్‌రెడ్డి, అంజయ్య, రమేష్, పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

భువనగిరి : మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామానికి చెందిన తుపాకుల రాజయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 60 వేల చెక్కును గురువారం జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్‌రెడ్డి, మీజీ పీఏసీఎస్ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, నకిరేకంటి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం

చౌటుప్పల్ : కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అ న్యాయం జరిగిందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ అన్నారు. పట్టణంలోని రంగారెడ్డి స్మారక భవన్‌లో గురువారం నిర్వహించిన మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో గంగదేవి సైదులు, కృష్ణారెడ్డి, కిష్టయ్య, సంజీవరెడ్డి, మోహన్, బాలయ్య పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

బొమ్మలరామారం : వరి సాగులో సస్య రక్షణ చర్యలు చేపట్టాలని ఏఈఓ అబ్దుల్ రఫీ అన్నారు. మండల కేంద్రంతో పాటు రంగాపూర్ గ్రామాల్లోని వరి పొలాలను గురువారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో రైతులు సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, యంజాల సత్యనారయణ, జనార్దన్ ఉన్నారు.

కుష్ఠువ్యాధిపై అవగాహన

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు గురువారం కుష్టు వ్యాధిపై అవగాహక సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ పారామెడికల్ అధికారి బస్వరాజ్, కళాశాల ప్రిన్సిపల్ మాతేశ్వరి, లక్ష్మయ్య, ముత్యాలు, మాధవి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

బీబీనగర్: మండల కేంద్రంలో శ్రీయామ్ ల్యాబ్స్ పరిశ్రమ సహకారంతో నిర్మించనున్న అంగన్‌వాడీ భవనానికి నిర్మాణానికి గురువారం జెడ్పీటీసీ గోళి ప్రణీతాపింగళ్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మీశ్రీనివాస్, మండల కోఆప్షన్ సభ్యుడు అక్బర్, ఉప సర్పంచ్ దస్తగిరి, పెంటయ్య, ప్రవీణ్, సురేష్‌గౌడ్, యమున, ప్రశాంతి పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

గుండాల : షార్ట్ సర్క్యూట్‌తో గడ్డివాము దగ్ధమైన సంఘటన మండలంలోని మాసాన్‌పల్లి గ్రామంలో గురువారం జరిగింది. వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మహంకాళి యాదయ్యకు చెందిన రెండున్నర ఎకరాల గడ్డివాముపై పక్కన ఉన్న కేబుల్ తీగలు షార్ట్‌సర్క్యూట్ కావడంతో గడ్డివాము దగ్ధమైంది. సుమారు రూ.30 వేల నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు.

కోలాట బృందానికి చీరల పంపిణీ

మోత్కూరు : మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలోని కోలాట బృందం మహిళలకు సింగిల్‌విండో చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి గురువారం రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా చీరలను ఇప్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, నాగయ్య, వెంకటేష్, సాజిద్‌పాషా, విష్ణు, ఎలుగు సోమయ్య పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

భువనగిరి : మండలంలోని వీరవెల్లి గ్రామానికి చెందిన సోకం పెంటమ్మ(80) గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. చందుపట్ల పీఏసీఎస్ డివిడెండ్ ఫండ్ నుంచి రూ. 30 వేల ఆర్థికసాయాన్ని గురువారం సంఘం చైర్మన్ మందడి లక్ష్మీ నర్సింహా రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎలిమినేటి మల్లారెడ్డి, శంకరయ్య, వెంకట్‌రెడ్డి, లక్ష్మీ, నర్సింహ, సత్తయ్య పాల్గొన్నారు.

ఎంపీడీఓకు సన్మానం

మోటకొండూర్: ఉత్తమ ఎంపీడీఓగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న మోటకొండూర్ ఎంపీడీఓ వీరస్వామిని గురువారం మండల పరిషత్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ జయశ్రీ, ఎంపీఓ కిషన్, యశోద, జహంగీర్, అరుణకుమారి, స్వామి, మంగ, చంద్రమోహన్ పాల్గొన్నారు.

పాల క్యాన్ల పంపిణీ

రామన్నపేట : మండలంలోని ఉత్తటూరు గ్రామ పాల ఉత్పత్తి దారులకు గురువారం నార్మాక్స్‌డైరెక్టర్ మందడి ప్రభాకర్‌రెడ్డి తన స్వంత డబ్బులతో కొనుగోలు చేసిన పాల క్యాన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కోళ్ల స్వామి, పాలసంఘం చైర్మెన్ జంగిలి నర్సింహయాదవ్ పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని గాంధీనగర్ కాలనీలో అదనపు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరుతూ కాలనీ వాసులు గురువారం సర్పంచ్ జన్నాయికోడె నగేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కోరె మల్లేశం, గజరాజు కాశీనాథ్, పోతగాని మల్లేశం గౌడ్, గోపాల్, జ్ఞానేశ్వర్, వెంకన్న పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలి

భువనగిరి : మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 6న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు. మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం మిషన్ భగీరథ ఎస్ఈ కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో శ్రీను, మల్లేశం, బాలరాజు, కుమారస్వామి, చంద్రమౌళి, సంపత్‌కుమార్, నాగరాజు, నవీన్, ప్రసాద్, జంగయ్య పాల్గొన్నారు.